quicktodaynews.com
RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే
QUICK TODAY DAILY దినపత్రిక

EDITOR : GILLALA BUCHI REDDY. 8125972476
మల్కాజిగిరి సంపుటి : 1 సంచిక : 317 సోమవారం 12 ఆగస్టు 2024 వెల : 3 రూ/.. పేజీలు - 8

## ముగిసిన ఒలింపిక్స్



పారిస్: అద్భుత ప్రదర్శనలతో అసామాన్య ఘనతలతో అత్యుత్తమ వేదికగా నిలిచిన పారిస్ ఒలింపిక్స్ క్రీడలు ముగిశాయి. 16రోజుల పాటు 329 క్రీడాంశాల్లో ఆటగాళ్లు పతకాల కోసం హెూరా హెూరీగా పోటీ పడిన తర్వాత 2024 ఒలింపిక్స్ పోటీలకు తెరపడింది. ప్రారంభోత్సవ కార్యక్రమానికి భిన్నం గా పారిస్ నేషనల్ స్టేడియంలో సుమారు 70 వేల మంది ప్రేక్షకుల మధ్య ఈ ముగింపు వేడుకలు నిర్వహించారు. థామస్ జాలీ నేతృత్వంలో ముగింపు ఉత్సవాలను 'రికార్డ్స్' పేరుతో నిర్వహించారు. ఫ్రాన్స్ జాతీయ గీతాన్ని వినిపించిన తర్వాత అన్ని దేశాల ఫ్లాగ్ బేరర్లు తమ జాతీయ పతాకాలతో స్టేడియంలోకి అడుగుపెట్టారు. భారత్ తరపున మనూ భాకర్, పీఆర్ శ్రీజేశ్ పతాకధారులుగా వ్యవహరించారు. వచ్చే ఒలింపిక్స్ 2028లో అమెరికాలోని లాస్ ఏంజెలిస్ నగరంలో జరగనున్నాయి.

# రూ.31532 కోట్ల పెట్టుబడులు

## దాదాపు 30750 కొత్త ఉద్యోగాలు

### 19 కంపెనీలతో సంప్రదింపులు.. ఒప్పందాలు

### విజయవంతంగా ముగిసిన అమెరికా పర్యటన

### దక్షిణకొరియాకు బయల్దేరిన సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, ఆగస్టు 11 (క్విక్ టుడే న్యూస్) : ముఖ్యమంత్రి అమెరికా పర్యటన విజయవంతమైంది. తెలంగాణ పెట్టుబడులకు వివిధ రంగాల్లో ప్రపంచంలో పేరొందిన భారీ కంపెనీలు ముందుకు వచ్చాయి. ఈ పర్యటనలో రూ.31532 కోట్ల పెట్టుబడులను సాధించి తెలంగాణ పెట్టుబడుల గమ్యస్థానంగా అమెరికాలోని పారిశ్రామికవేత్తల దృష్టిని ఆకర్షించింది. అమెరికా వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు తెలంగాణను ఫ్యూచర్ స్టేట్‌గా ప్రకటించటం, హైదరాబాద్ 4.0 సిటీగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంచుకున్న వివిధ ప్రాజెక్టులకు భారీ స్పందన లభించింది. ఈ పర్యటనలో దాదాపు 19 కంపెనీలు రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు అవగాహన ఒప్పందాలు చేసుకున్నాయి. దీంతో రాష్ట్రంలో 30750 కొత్త ఉద్యోగాలు లభించనున్నాయి. ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి గారు, మంత్రి శ్రీధర్ బాబు గారితో కలిసి ప్రభుత్వ అధికారుల బృందం ఈ నెల 3వ తేదీన అమెరికా పర్యటనకు బయల్దేరింది. ముఖ్యమంత్రి సారథ్యంలోని రాష్ట్ర ప్రతినిధి బృందం అమెరికాలో దాదాపు యాభైకి పైగా బిజినెస్ మీటింగ్, మూడు రౌండ్ మీటింగ్లలో పాల్గొంది. ప్రధానంగా అర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, ఫార్మా మరియు లైఫ్ సైన్సెస్, ఎలక్ట్రిక్ వాహనాలు, డేటా సెంటర్లు, ఐటీ ఎలక్ట్రానిక్ రంగాల్లో ప్రభుత్వంతో భాగస్వామ్యం పంచుకునేందుకు కంపెనీలు అమితమైన ఆసక్తిని ప్రదర్శించాయి. ఈ పర్యటనలో ప్రపంచంలో పేరొందిన కాగ్నిజెంట్, చార్లెస్ స్వాబ్, ఆర్సీసియం కార్నింగ్, ఆమ్జెన్, జొయిటిస్, హెచ్‌సీఏ హెల్త్ కేర్, వివింట్ ఫార్మా, థర్మో ఫిషర్, ఆరమ్ ఈక్విటీ, ట్రైజిన్ టెక్నాలజీస్, మోనార్క్ ట్రాక్టర్ కంపెనీలు రాష్ట్రంలో విస్తరణకు, కొత్త

మిగతా 2లో..



## అమెజాన్ వెబ్ సర్వీసెస్ విస్తరణ

ఏఐ ఆధారిత డేటా సెంటర్ పై చర్చలు

అమెరికా పర్యటనలో కంపెనీ ప్రతినిధులతో మంత్రి శ్రీధర్ బాబు సంప్రదింపులు

2

### మరోసారి హిండెన్‌బర్గ్

## కలకలం

### విదేశీ ఫండ్లలో సెబీ చీఫ్ మాధవి పురి బుచ్, ఆమె భర్త ధవళ్ బుచ్‌కు వాటాలున్నాయని నివేదిక

**న్యూఢిల్లీ, ఆగస్టు 11 :** ఏడాది క్రితం అదానీ గ్రూప్‌పై సంచలన ఆరోపణలు చేసిన మార్కెట్ రీసెర్చ్ కంపెనీ హిండెన్‌బర్గ్ మరోసారి ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. అదానీ గ్రూప్ అక్రమంగా నిధుల మళ్లింపునకు ఉపయోగించిన విదేశీ ఫండ్లలో సెబీ చీఫ్ మాధవి పురి బుచ్, ఆమె భర్త ధవళ్ బుచ్‌కు

మిగతా 2లో..

### బంగ్లాదేశ్‌లో కొనసాగుతున్న

## ఆందోళనలు

### చీఫ్ జస్టిస్ ఒబైదుల్ హసన్ రాజీనామా

### అదేబాటలో మరో ఐదుగురు న్యాయమూర్తులు



**ఢాకా, ఆగస్టు 10:** బంగ్లాదేశ్‌లో ఇంకా ఉద్రిక్తతలు, సంక్షోభ పరిస్థితులు సద్దుమణుగలేదు. మాజీ ప్రధానమంత్రి షేక్ హసీనా రాజీనామాకు ఒత్తిడి చేసి విజయవంతమైన నిరసనకారులు మిగతా ప్రధాన పదవుల్లో ఉన్న వారిని లక్ష్యంగా చేసుకున్నారు. శనివారం ఉదయం వందలాది మంది నిరసనకారులు, విద్యార్థులు, న్యాయవాదులు సుప్రీంకోర్టు ప్రాంగణంలోకి చొరబడ్డారు. ప్రధాన న్యాయమూర్తి గంట సేపట్లో రాజీనామా చేయాలని, లేదంటే న్యాయమూర్తుల ఇళ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. దీంతో తప్పని పరిస్థితుల్లో బంగ్లాదేశ్ చీఫ్ జస్టిస్ ఒబైదుల్ హసన్ తన పదవికి రాజీనామా సమర్పించారు. న్యాయమూర్తుల భద్రత దృష్ట్యా తాను రాజీనామా చేసినట్టు ఆయన ప్రకటించారు. హసన్ రాజీనామా తమకు అందిందని పార్లమెంటరీ వ్యవహారాల సలహాదారు

మిగతా 2లో..

### రైతులకు గుండెకాయ

# సీతారామ ఎత్తిపోతల పథకం

### 15న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదగా రెండు మూడు పంప్ హౌస్ ల ప్రారంభోత్సవం

### గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టుపై నిర్లక్ష్యం

### మండిపడ్డ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి

### రెండవ పంప్ హౌస్ ట్రయల్ రన్ సక్సెస్



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో(ఆగస్టు 11 క్విక్ టుడే):** రైతులకు గుండెకాయ సీతారామ ఎత్తిపోతల పథకమని నీటిపారుదల శాఖ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. ఉత్తంకుమార్ రెడ్డి పర్యటనలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం పూసగూడెంలో నిర్మించిన రెండవ పంప్ హౌస్ ట్రయల్ రన్ కార్యక్రమాన్ని ఆదివారం రాష్ట్ర నీటిపారుదల శాఖ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, వ్యవసాయ సహకార చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ హౌసింగ్

మిగతా 2లో..

## తుంగభద్ర గేటుకు గండి

### కొట్టుకుపోయిన డ్యామ్ 19వ గేటు

### లక్ష క్యూసెక్కుల నీరు వృథా!



**హైదరాబాద్, ఆగస్టు 11 (క్విక్ టుడే న్యూస్) :** కర్ణాటక రాష్ట్రంలోని హొస్పేట్ వద్ద ఉన్న తుంగభద్ర డ్యామ్ 19వ గేటు వరదలకు కొట్టుకుపోయింది. దీంతో దాదాపు లక్ష క్యూసెక్కుల మేర నీరు వృథాగా పోయింది. జలాశయానికి వరద తగ్గడంతో శనివారం రాత్రి 11 గంటల సమయంలో గేట్లను మూసివేస్తున్న క్రమంలో 19వ గేటు చైన్ లింక్ తెగి కొట్టుకుపోయింది. దీంతో గేట్ నుంచి 35 వేల క్యూసెక్కుల వరద నదిలోకి చేరుతున్నాయి. ఎగువ వరద తగ్గడంతో డ్యాం నీటి నిల్వను మేటెనెన్స్ చేసే వేళ సంఘటన చోటు చేసుకుందని అధికారులు వెల్లడించారు. ప్రాజెక్టు నుంచి 60 టీఎంసీల నీళ్లు బయటికి వదిలిన తర్వాతే గేటు

మిగతా 2లో..

## 109 కొత్త వంగడాల విడుదల

### చిరుధాన్యాల ప్రాధాన్యతను వివరించిన ప్రధాని



**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** ఎటువంటి వాతావరణ పరిస్థితులనైనా తట్టుకుని అధిక దిగుబడినిచ్చే 109 రకాల కొత్త వంగడాలను ప్రధాని మోదీ ఆదివారం విడుదల చేశారు. ఢిల్లీలోని భారత వ్యవసాయ పరిశోధనా కేంద్రం (ఐసీఏఆర్)లో జరిగిన ఈ కార్యక్రమం సందర్భంగా వంగడాలు, సేంద్రీయ వ్యవసాయ ప్రాముఖ్యత వంటి అంశాలపై రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తలతో ఆయన చర్చించారు. చిరుధాన్యాల ప్రాముఖ్యతను మోదీ ఈ సందర్భంగా వివరించారు. సేంద్రియ వ్యవసాయానికి డిమాండ్ పెరిగిందని ప్రజలు అటువంటి

మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

## రైతులకు గుండెకాయ
# సీతారామ ఎత్తిపోతల పథకం



సమాచారం పౌరసరఫరాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్ తో కలిసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు ఇది చారిత్రాత్మక రోజు అని ఎన్నో దశాబ్దాల నుండి గోదావరి జలాలు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని కొన్ని లక్షల ఎకరాలలో పారటానికి ఇది ముందు అడుగుగా భావిస్తున్నానని అన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తక్కువ ఖర్చుతో నీరు అందించాలని దృఢ సంకల్పంతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ఈ ఐదు సంవత్సరాలు కాలంలో 35 లక్షల కొత్త ఆయకట్టుకు నీరు అందించడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మల్లు భట్టి విక్రమార్క క్యాబినెట్ మంత్రుల ముఖ్య లక్ష్యం అని తెలిపారు. దీనిలో భాగంగానే సీతారామ ఎత్తిపోతల పథకం పంప్ హౌస్ ట్రైలర్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ఆగస్టు 15 ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదగా రెండు మూడు పంప్ హౌస్ ల ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అదే రోజు వైరాలో నిర్వహించే బహిరంగ సభలో రైతు రుణమాఫీకి సంబంధించి రెండు లక్షల రూపాయలు రైతు రుణాలు రైతులకు చెక్కులు అందించే ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపారు. ఈ సీతారామ ప్రాజెక్టుకు నీటి కేటాయింపులు జరగలేదని అనేక ఆటంకాలు ఉన్నప్పటికీ తమ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి గోదావరి జలాల నుండి 67 టీఎంసీల నీరును సీతారామ ప్రాజెక్టుకు కేటాయించే విధంగా చర్యలు తీసుకున్నామని తెలిపారు.

**రైతులకు వరం ఎత్తిపోతల పథకం: మంత్రి తుమ్మల..**

రైతులకు వరం సీతారామ ఎత్తిపోతల పథకం అని వ్యవసాయ సహకార చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు ఎట్టి పరిస్థితుల్లో గోదావరి జలాలను ఉపయోగించాలని ఉద్దేశంతో 2017న ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన నిర్వహించామని తెలిపారు. మొదటి ఐదు సంవత్సరాలు పని పనులు బాగానే నడిచిన తరువాతే ఐదు సంవత్సరాలు నత్త నడకన సాగాయని తెలిపారు. సీతారామ ఎత్తిపోతల పథకంలో భాగంగా కొత్తూరు ఆర్కే రంగాపురం పూసుగూడెం మూడు పంప్ హౌస్ ల ద్వారా గోదావరి జలాలను 104 కిలోమీటర్ల వరకు తీసుకువెళ్ల గలిగాం అని తెలిపారు. ఈ ప్రాజెక్టులో భాగంగా 9.8 కిలోమీటర్ల దగ్గర మారెళ్ళ పాడు ఎత్తిపోతల పథకం ద్వారా తుమ్మల చెరువుకి పనులు జరుగుతున్నాయని దానికి కొంత భూసేకరణ కెనాల్ పనులు పూర్తి చేస్తే అక్కడ సుమారు 15,795 ఎకరాలకు అశ్వాపురం మండలంలో సాగులోకి వస్తుందని తెలిపారు. 74వ కిలోమీటర్ వద్ద 38 వేల ఎకరాలకు సాగునీరు దించే అవకాశం ఉందని, దీనికి కూడా భూసేకరణ పూర్తి చేస్తే ఈ సంవత్సరం వచ్చే సీజన్ కల్లా పూర్తి చేస్తే సాగులోకి వస్తుందని తెలిపారు. 74 కిలోమీటర్ల నుంచి 98వ కిలోమీటర్ వరకు రెండవ ప్యాకేజీ లో 34 వేల ఎకరాలు సాగులోకి వస్తుందని 380 కోట్లు ఖర్చు పెట్టాలని దీనికిగాను త్వరగా భూసేకరణ టెండర్లు పూర్తి చేయడం ద్వారా పైభాగానికి సాగునీరు ఇచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. 102 కిలోమీటర్ల వద్ద రాజీవ్ లింకు కెనాల్ ను ముఖ్యమంత్రి ఇరిగేషన్ మంత్రి తర్వాత మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. అది కేవలం సాగర్ కు నీరు ఇబ్బంది వచ్చినప్పుడు గోదావరి జలాలను వాడుకోవడానికి ఉపయోగపడుతుందని ఈ ప్రాజెక్టు పూర్తి చేయడం ద్వారా తక్కువ ఖర్చుతో లక్ష ఇరవై వేల ఎకరాల పైన మీడియం ప్రాజెక్ట్ లైన వైరా లంకసాగర్ నాగార్జునసాగర్ ఆయకట్టులకు నీరు ఇవ్వచ్చు అని మంత్రి తెలిపారు.

**ప్రజల రైతుల చిరకాల వాంఛ నెరవేరింది: మంత్రి పొంగులేటి...**

ప్రజల రైతుల చిరకాల వాంఛ నెరవేరిందని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్ సమాచారం పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈరోజు రెండు మూడు లిఫ్ట్ పంపుల ట్రైలర్ ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల చిరకాల వాంఛ నెరవేరిందని అన్నారు. జలయజ్ఞంలో భాగంగా నాడు దివంగత నేత డాక్టర్ రాజశేఖర్ రెడ్డి ఈ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. దాన్ని గత ప్రభుత్వం రిలీజ్ అయిన పేరుతో సుమారు తొమ్మిది రెట్ల అధిక వ్యయం18 వేలకోట్లతో మొదలుపెట్టి దానికి తల తోక రెండు తెలియకుండా అక్కడ ఒక గుంట ఇక్కడ ఒక గుంట తొవ్వుకుంటూ పోతే ఈ ఇందిరమ్మ రాజ్యం వచ్చిన తర్వాత వాటి అన్నింటినీ సరిచేసి దీనిలో మొదటి ప్రాధాన్యత దేనికి ఇస్తే బాగుంటుందని సుమారు 8000 కోట్ల పైన గత ప్రభుత్వం నిరుపేయోగంగా ఖర్చు పెట్టిన ప్రజల డబ్బును ప్రజలకు ఉపయోగపడే విధంగా సరిచేసి రాబోయే కొద్ది రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించబోతున్నామని తెలిపారు. పినపాక, అశ్వరావుపేట, సత్తుపల్లి, మధిర, వైరా, పాలేరు, ఖమ్మం నియోజకవర్గంలోని ఒక మండలం ఈ ప్రాంతాలన్నింటికీ ఈ ప్రాజెక్టు ద్వారా లబ్ధి చేకూరుతుందని మంత్రి తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కేవలం భద్రాచలం ఇల్లందు నియోజకవర్గాలకు సాగునీరు అందేలా చూడాల్సిన అవసరం ఉందని అన్నారు. సీతారామ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ భూసేకరణ పనులు వీలైనంత త్వరగా పూర్తి చేసి వచ్చే సీజన్ కల్లా సాగునీరు అందించాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ కొత్వల శ్రీనివాస్, రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, రాహుల్ బొజ్జ నీటిపారుదుల శాఖ సెక్రెటరీ, ప్రశాంత్ జీవన్ పాటిల్ స్పెషల్ సెక్రటరీ నీటిపారుదల శాఖ, ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ అనిల్ కుమార్, చీఫ్ ఇంజనీర్ విజయభాస్కర్, ఎస్సీ కొత్తగూడెం ఎస్ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ భద్రాచలం వెంకటేశ్వర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.31తే532 కోట్ల

కేంద్రాలు నెలకొల్పేందుకు తమ సంసిద్ధతను వ్యక్తం చేశాయి. వీటితో పాటు హైదరాబాద్‌లో తమ డేటా సెంటర్ విస్తరణకు అమెజాన్ తీసుకున్న నిర్ణయం ఈ పర్యటనలో చెప్పకోదగ్గ మైలు రాయిగా నిలిచింది. ఈ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి బృందం ఈ పర్యటనలో యాపిల్, గూగుల్, స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలతో, ప్రపంచ బ్యాంక్ ప్రతినిధులతోనూ చర్చలు జరిపింది. శనివారం అమెరికా పర్యటన విజయవంతంగా ముగించుకొని ముఖ్యమంత్రి దక్షిణ కొరియాకు బయల్దేరారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మాట్లాడుతూ.. తమ బృందం అమెరికా పర్యటనపై ఆనందం వ్యక్తం చేశారు. ప్రపంచంలో పేరొందిన కంపెనీలతో సంప్రదింపులు, చర్చలతో తెలంగాణ ప్రభుత్వం సరికొత్త భాగస్వామ్యానికి నాంది పలికిందని అన్నారు. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిటీ నుంచి ఫ్యూచర్ సిటీ నిర్మించేందుకు తమ ప్రభుత్వం ఎంచుకున్న ప్రణాళికలకు అమెరికాలోని పారిశ్రామికవేత్తల నుంచి భారీ మద్దతు లభించిందని అన్నారు. తెలంగాణ లక్ష్యాలకు అనుగుణంగా, రాష్ట్ర అభివృద్ధికి దోహదపడేలా ప్రఖ్యాత కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులకు తరలిరావటం శుభసూచకమని అన్నారు. అమెరికా వ్యాపార సామ్రాజ్యానికి తెలంగాణను సరికొత్తగా పరిచయం చేయగలిగామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్?బాబు గారు అన్నారు. రాష్ట్రంలో వివిధ రంగాల పరిశ్రమల ఏర్పాటుకు ఉన్న అనుకూలతలు, ప్రభుత్వం అందించే సహకారాన్ని చాటిచెప్పేందుకు ఈ పర్యటన సత్ఫలితాలను అందించిందని అభిప్రాయపడ్డారు. దీని ప్రభావంతో రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువెత్తటంతో పాటు అపారమైన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయనే ఆశాభావం వ్యక్తం చేశారు.

# తుంగభద్ర గేటుకు గండి

పునరుద్ధరణ పనులు చేపడతామని తెలిపారు. ఇందులో భాగంగా ప్రస్తుతం 33 గేట్లు తెరిచి నీటిని కిందికి వదులుతున్నామన్నారు. డ్యామ్ భద్రతకు సంబంధించి ఇంత పెద్ద ఘటన జరగడం గత 70 ఏండ్లలో ఇదే మొదటిసారి. ప్రస్తుతం తుంగభద్ర నుంచి సుంకేశుల ప్రాజెక్టుకు లక్ష క్యూసెక్కుల వరద వస్తున్నది. దీంతో నదీ పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని టీబీ బోర్డు అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లా కౌతాలం, కోసిగి, మంత్రాలయం, నందవరం మండాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

## మరోసారి హిండెన్‌బర్గ్
# కలకలం

వాటాలున్నాయని లేటెస్ట్ రిపోర్ట్‌లో పేర్కొనడం దుమారం రేపుతోంది. కాగా హిండెన్‌బర్గ్ నివేదికపై బీజేపీ నేత, కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా భగ్గుమన్నారు. గ్వాలియర్‌లో కేంద్ర మంత్రి ఆదివారం మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నదని, దేశంలో అరాచకం వ్యాప్తి చేయడమే ఆ పార్టీ పనిగా పెట్టుకుందని దుయ్యబట్టారు. వివాదాస్పద వ్యవహారాల్లో దేశం నలిగిపోవాలని మాత్రమే ఆ పార్టీ కోరుకుంటుందని మండిపడ్డారు. దేశాన్ని పురోగతి పథంలో, అభివృద్ధి మార్గాన నడిపించాలని ప్రధాని నరేంద్ర మోదీతో పాటు ప్రతి బీజేపీ కార్యకర్తా కోరుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మాత్రం దేశ ప్రతిష్టను దిగజార్చి ప్రతి ఒక్కరినీ చీకట్లో మగ్గేలా చేస్తున్నదని ఆరోపించారు. కాంగ్రెస్ వైఖరి తొలి నుంచీ ఇదేనని, విచ్ఛిన్నకర విధానాలతోనే ఆ పార్టీ ముందుకెళుతున్నదని జ్యోతిరాదిత్య సింధియా పేర్కొన్నారు.

# 109 కొత్త వంగడాల విడుదల

ఆహారాన్నే ఇష్టపడుతున్నారని తెలిపారు. కొత్త వంగడాలను అభివృద్ధి చేసిన వ్యవసాయ శాస్త్రవేత్తలను ఈ సందర్భంగా ప్రధాని అభినందించారు. అనంతరం కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ మాట్లాడుతూ, కొత్త వంగడాలు రైతుల ఆదాయాన్ని పెంచుతాయని, ప్రకృతి సిద్ధమైన వీటి విత్తనాలు మంచి దిగుబడినిస్తాయని వెల్లడించారు.

## బంగ్లాదేశ్‌లో కొనసాగుతున్న
# ఆందోళనలు

ఆసిఫ్ నజ్‌రుల్ ఫేస్‌బుక్‌లో ప్రకటించారు. ఒబైదుల్ హసన్ తర్వాత మరో ఐదుగురు న్యాయమూర్తులు సైతం రాజీనామా చేశారు. కాగా, సుప్రీంకోర్టు ఫుల్ మీటింగ్ నిర్వహించేందుకు ప్రధాన న్యాయమూర్తి సిద్ధమయ్యారని, తాత్కాలిక ప్రభుత్వం చట్టవిరుద్ధమని ఆయన ప్రకటించాలని అనుకున్నారని నిరసనకారులు ఆరోపించారు. మరోవైపు, బంగ్లాదేశ్ సెంట్రల్ బ్యాంక్ గవర్నర్ అబ్దుల్ రౌఫ్ తాలుక్‌దర్ కూడా తన పదవికి రాజీనామా చేశారు. ఇటీవల ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నిరసనకారులు బ్యాంకు ప్రాంగణంలో ఆందోళన చేశారు. ఢాకా యూనివర్సిటీ వీసీ మక్సూద్ కమల్, ఎస్‌యూఎస్‌టీ వీసీ ఫరీదుద్దిన్ అహ్మద్ సైతం రాజీనామా చేశారు. తమపై దాడులను నిరసిస్తూ బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో హిందువులు పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. తమపై, తమ ఆలయాలు, ఇండ్లపై జరుగుతున్న దాడులకు నిరసన తెలిపారు. తామూ బెంగాలీలమే అని, హిందువులకు కూడా బంగ్లాదేశ్‌లో నివసించే హక్కు ఉందని పేర్కొంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. హసీనా రాజీనామా తర్వాత హిందువులపై దాడులు జరిగాయి. ఒక హిందూ స్కూల్ టీచర్, ఇద్దరు కౌన్సిలర్లను అల్లరిమూకలు హతమార్చాయి. హిందువులు, ఇతర మైనారిటీలపై దాడులను బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనస్ ఖండించారు. దాడులు హేయమైనవని, హిందూ, క్రైస్తవ, బౌద్ధ కుటుంబాలకు రక్షణగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. షేక్ హసీనా రాజీనామా చేయలేదని, తలపై తుపాకీ గురిపెట్టి..పదవీ నుంచి దింపేశారని ఆమె కుమారుడు సాజీద్ వాజెద్ ఆరోపించారు. అయితే ఈ ఆరోపణల్ని బంగ్లాదేశ్ నేషనల్ పార్టీ (బీఎన్‌పీ) జనరల్ సెక్రెటరీ మీర్జా ఫక్రూల్ అలంగిర్ ఖండించారు. శనివారం భారత్‌కు చెందిన ఓ టీవీ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, దేశంలో ఉండటమా? దేశాన్ని వీడటమా? అనే రెండు ఎంపికలు ఆ రోజు హసీనా ముందు ఉన్నాయని, దేశాన్ని వీడాలన్నది ఆమె నిర్ణయమని అలంగిర్ అన్నారు. మాజీ ప్రధాని ఖలీదా జియా ప్రస్తుతం అనారోగ్యంతో ఉన్నారని, ఆమె ఆరోగ్యం కుదటపడ్డాక ఎన్నికల్లో బీఎన్‌పీకి నేతృత్వం వహిస్తారని అన్నారు. దేశంలో హింస, అల్లర్లు హఠాత్తుగా సంభవించిన ఘటనలుగా పేర్కొన్నారు. తమ దేశ మాజీ ప్రధాని హసీనాకు ఆశ్రయం ఇచ్చే ముందు భారత దేశం ఆలోచించుకోవాలని అలంగిర్ అన్నారు. ఆమెకు ఆశ్రయం ఇవ్వడం వల్ల ప్రజల మధ్య సంబంధాలపై ప్రభావం పడుతుందని.. అన్ని దేశాలూ మనకు మిత్రులు కావాలని అన్నారు.

# అమెజాన్ వెబ్ సర్వీసెస్ విస్తరణ

**ఏఐ ఆదారిత డేటా సెంటర్ పై చర్చలు**

**అమెరికా పర్యటనలో కంపెనీ ప్రతినిధులతో మంత్రి శ్రీధర్ బాబు సంప్రదింపులు**



**హైదరాబాద్, ఆగస్టు 11 (క్విక్ టుడే న్యూస్) :** అమెజాన్ కంపెనీ హైదరాబాద్‌లో తన డేటా సెంటర్ ను విస్తరించే పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి ప్రదర్శించింది. అమెజాన్ వెబ్ సర్వీసెస్ డేటా సెంటర్ ప్లానింగ్ అండ్ డెలివరీ వైస్ ప్రెసిడెంట్ కెర్రీ పర్సన్, కంపెనీ ప్రతినిధి బృందంతో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సమావేశమయ్యారు. తెలంగాణలో డేటా సెంటర్ కార్యకలాపాలపై చర్చలు జరిపారు. ఇప్పటికే తెలంగాణలో అమెజాన్ కంపెనీ కార్యకలాపాలను విస్తరించింది. ప్రపంచంలోనే అమెజాన్ కంపెనీకి చెందిన అతిపెద్ద కార్పొరేట్ భవనం హైదరాబాద్లో ఉంది. గత ఏడాది అమెజాన్ డెడికేటెడ్ ఎయిర్ కార్గో నెట్‌వర్క్ 'అమెజాన్ ఎయిర్' ప్రారంభించింది. అమెజాన్ వెబ్ సర్వీసెస్ కు సంబంధించి హైదరాబాద్‌లో మూడు డేటా సెంటర్లు ఇప్పటికే పనిచేస్తున్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మిషన్ లెర్నింగ్ ఆధారిత సేవలతో కొత్త హైపర్ స్కేల్ డేటా సెంటర్‌తో పాటు తమ వ్యాపారాన్నివిస్తరించే ఆలోచనలను ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు పంచుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు గారు మాట్లాడుతూ అమెజాన్‌తో చర్చలు విజయవంతమయ్యాయని ప్రకటించారు. ప్రభుత్వం తరఫున తగినంత సహకారంతో పాటు ఉత్తమమైన ప్రోత్సాహకాలు అందిస్తామని వారికి హామీ ఇచ్చినట్లు చెప్పారు. రాష్ట్రంలో భారీ విస్తరణకు కంపెనీ ముందుకు వస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. అమెజాన్ వెబ్ సర్వీసెస్ వైస్ ప్రెసిడెంట్ కెర్రీ పర్సన్ మాట్లాడుతూ, హైదరాబాద్‌లో తమ క్లౌడ్ సదుపాయాలను మరింత విస్తరించే అవకాశాలపై ఆనందం వ్యక్తం చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో అమెజాన్ వెబ్ సర్వీసెస్ క్లౌడ్ సేవల వృద్ధికి హైదరాబాద్ కీలక పాత్ర పోషిస్తుందనే అభిప్రాయం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం డిజిటల్ వృద్ధిలో ఆశించిన లక్ష్యాలను అందుకునేందుకు తమ కంపెనీ భాగస్వామ్యం తప్పకుండా ఉంటుందన్నారు.

# సాగర్‌కు తగ్గిన వరద



**హైదరాబాద్, ఆగస్టు 11 (క్విక్ టుడే న్యూస్) :** నాగార్జునసాగర్ కు శ్రీశైలం నుంచి వరద ప్రవాహం తగ్గింది. దీంతో డ్యామ్ క్రస్ట్ గేట్లను 26 నుంచి 8 క్రస్ట్ గేట్లకు తగ్గించి నీటి విడుదల చేస్తున్నారు. ఆదివారం సెలవు దినం కావడంతో డ్యామ్ అందాలను చూసేందుకు పర్యాటకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వరద తగ్గుముఖం పట్టడంతో గేట్లు తగ్గించినా జనం రద్దీ మాత్రం తగ్గలేదు. పర్యాటకులు డ్యామ్ క్రస్ట్ గేట్ల ద్వారా జాలువారుతున్న కృష్ణమ్మ అందాలను వీక్షిస్తూ సెల్ఫీలు దిగుతూ సరదాగా గడిపారు. వరద ఉధృతి నేపథ్యంలో ఆదివారం కూడా లాంచీలను నాగార్జునకొండకు, జాలీ ట్రిప్పులను నడుపలేదు. శ్రీశైలం నుంచి నాగార్జునసాగర్ డ్యామ్‌కు శనివారం 3 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగగా, ఆదివారం నాటికి 1,20,528 క్యూసెక్కులకు తగ్గింది. దాంతో డ్యామ్ క్రస్ట్ గేట్లను 26 నుంచి 8 గేట్లకు తగ్గించారు. 63,120 క్యూసెక్కుల నీటిని గేట్ల ద్వారా దిగువకు విడుదల చేస్తున్నారు. కృష్ణా పరీవాహక ప్రాజెక్టులలోకి ఇన్‌ఫ్లో తగ్గిపోవడంతో ఆల్మట్టికి 50,000, నారాయణపూర్‌కు 25,000, జూరాలకు 90,000, తుంగభద్రకు 36,739, శ్రీశైలానికి 2,25,744 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతున్నది. తుంగభద్రకు ఇన్‌ఫ్లో తగ్గిన డ్యామ్ 19వ గేట్ ఊడిపోవడంతో 55,327 క్యూసెక్కుల అవుట్ ఫ్లో వస్తున్నది. ఎగువన ఇన్‌ఫ్లో లేకున్నా తుంగభద్ర గేట్ ఊడిపోయినందున మరో 20 టీఎంసీల వరకు నీరు శ్రీశైలం మీదుగా నాగార్జునసాగర్‌కు చేరనున్నది. నాగార్జునసాగర్ రిజర్వాయర్ పూర్తిస్థాయి నీటి మట్టం 590 (312 టీఎంసీలు) అడుగులకుగానూ ప్రస్తుతం 588.00 (306.1010 టీఎంసీలు) అడుగులు ఉన్నది. క్రస్ట్ గేట్లతోపాటు ఎడమ కాల్వ ద్వారా 8,454, కుడి కాల్వ ద్వారా 741, ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 29,557, ఎస్–ఎల్‌బీసీ ద్వారా 1,800 క్యూసెక్కుల నీటి విడుదల కొనసాగుతున్నది. సాగర్ రిజర్వాయర్ నుంచి మొత్తం 1,03,972 క్యూసెక్కుల అవుట్ ఫ్లో ఉన్నది.